నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

3 జూలై 2024

పేజీలు 8




# డిగ్రీతో బ్యాంకుల్లో కొలువులు

**క్లర్క్ పోస్టులు** | **మొత్తం ఖాళీలు 6128**

**మీరు డిగ్రీ పాసై ఉద్యోగం కోసం చూస్తున్నారా? భద్రమైన కొలువు, ఆకర్షణీయమైన జీతభత్యాలు. పదోన్నతులకు అవకాశం వీటన్నింటి సమాహారమే ఐబీపీఎస్ విడుదల చేసిన బ్యాంక్ క్లర్క్ పోస్టులు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ బ్యాంకుల్లో క్లరికల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**



దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టుల భర్తీకి ఐబీపీఎస్ కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ (సీఆర్‌పీ క్లర్క్స్-XIV) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

**మొత్తం ఖాళీలు:** 6128

- దీనిలో తెలంగాణలో – 104, ఏపీలో –105 ఖాళీలు ఉన్నాయి.

**పోస్టులు:** క్లర్క్

**ఎవరు అర్హులు ?**

**విద్యార్హతలు:** 2024, జూలై 1 నాటికి అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/బోర్డు నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

- కంప్యూటర్ సిస్టమ్స్‌పై ఆపరేటింగ్, వర్కింగ్ నాలెడ్జ్ తప్పనిసరిగా ఉండాలి. దీనికి సంబంధించి అభ్యర్థులకు కంప్యూటర్ ఆపరేషన్స్ లేదా లాంగ్వేజెస్‌లో సర్టిఫికెట్/డిప్లొమా లేదా డిగ్రీ ఉండాలి లేదా కంప్యూటర్/ఐటీ ఒక సబ్జెక్టుగా హైస్కూల్ లేదా కాలేజీ/ఇన్‌స్టిట్యూట్‌లో చదివి ఉండాలి.
- స్థానిక భాషలో ప్రావీణ్యం ఉండాలి.

**వయస్సు:** 2024, జూలై 1 నాటికి 20– 28 ఏండ్ల మధ్య ఉండాలి.

- ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు మూడేండ్లు, పీహెచ్‌సీలకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**ఎంపిక విధానం**

- రెండు దశల్లో ఎంపిక ఉంటుంది
- ప్రిలిమినరీ, మెయిన్ ఆన్‌లైన్ పరీక్షల ద్వారా ఎంపిక ఉంటుంది

**ప్రిలిమినరీ ఎగ్జామ్**

- ఇది ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది
- దీనిలో ఇంగ్లిష్ లాంగ్వేజ్, న్యూమరికల్ ఎబిలిటీ, రీజనింగ్ ఎబిలిటీ నుంచి ప్రశ్నలు ఇస్తారు
- మొత్తం 100 ప్రశ్నలు. 100 మార్కులు.
- పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు
- ప్రిలిమినరీ ఎగ్జామ్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా పోస్టుల సంఖ్యను బట్టి మెయిన్‌కు అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయనున్న బ్యాంకులు**

| |
|---|
| బ్యాంక్ ఆఫ్ బరోడా |
| బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర |
| కెనరా బ్యాంక్ |
| సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| ఇండియన్ బ్యాంక్ |
| ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ |
| పంజాబ్ నేషనల్ బ్యాంక్ |
| పంజాబ్ & సింధ్ బ్యాంక్ |
| యూకో బ్యాంక్ |
| యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |

**మెయిన్ ఎగ్జామ్**

- ఇది కూడా ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు.
- ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుంది.
- దీనిలో జనరల్/ఫైనాన్షియల్ అవేర్‌నెస్, జనరల్ ఇంగ్లిష్, రీజనింగ్ ఎబిలిటీ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- మొత్తం 190 ప్రశ్నలు, 200 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- పరీక్ష కాలవ్యవధి 160 నిమిషాలు

**నోట్:** రాష్ట్రం నుంచి పరీక్ష రాసే అభ్యర్థులు ఇంగ్లిష్/హిందీ లేదా తెలుగు లేదా ఉర్దూ భాషలో రాయవచ్చు.

**నోట్:** ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్‌లో నెగెటివ్ మార్కింగ్ విధానం అమలులో ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.25 మార్కులు కోత విధిస్తారు.

**తుది ఎంపిక:** మెయిన్‌లో వచ్చిన మార్కుల ఆధారంగానే తుది ఎంపిక చేస్తారు.

**ముఖ్యతేదీలు**

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: జూలై 21
ప్రిలిమినరీ ఎగ్జామ్: ఆగస్టులో ఉంటుంది
మెయిన్ ఎగ్జామ్: అక్టోబర్‌లో ఉంటుంది
వెబ్‌సైట్: https://www.ibps.in/index.php/clerical-cadre-xiv/

**కేశవపంతుల వేంకటేశ్వరశర్మ**